తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, నవంబర్ 11, 2025 | సంపుటి-1 సంచిక-329 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily

# అందెశ్రీకి నివాళులర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు



ప్రముఖ తెలంగాణ కవి, రచయిత అందెశ్రీకి మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం నివాళులు అర్పించారు. మాజీ మంత్రి హరీష్ రావు లాలాగూడ మున్సిపల్ స్టేడియంలో దివంగత కవి అందెశ్రీ పార్థివ దేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు అందెశ్రీ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో అందర్ శ్రీ పాట ఉద్యమకారులకు ఊపు అందించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

- సంగారెడ్డి, (సిరి న్యూస్)





# నకిలీ విత్తనాలపై నజరేదీ?

- సీడ్ కంపెనీ విత్తనాలు వాడిన రుక్మాపూర్ రైతులు
- తీవ్రంగా నష్టపోయిన వైనం
- సుమారు 100 ఎకరాల్లో పంట నష్టం
- సైంటిస్టులకు పంపిస్తామంటున్న వ్యవసాయ అధికారులు

3

నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అంటగట్టేందుకు అక్రమ వ్యాపారులు పొరుగు రాష్ట్రాల నుంచి విత్తనాలను తెచ్చి వ్యాపారాన్ని సాగిస్తున్నారు. యేటా ముమ్మర తనిఖీల నిర్వహిస్తూ వ్యవసాయ, పోలీసు టాస్క్‌ఫోర్స్ నకిలీ విత్తనాలను పట్టుకుంటున్నా వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. బ్రాండెడ్ విత్తనాల కంపెనీ కంటే అదే నాణ్యత గల విత్తనాలను తక్కువ రేటుకు ఇస్తామని రైతులను నమ్మించి మోసం చేస్తున్నారు. యేటా ప్రభుత్వం, అధికారులు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నా నకిలీ విత్తన విక్రయదారుల దందాకు చెక్ పడటం లేదు. దీంతో రైతులు నకిలీ విత్తన విక్రయదారుల మాయమాటలకు మోస పోతున్నారు. పంట చేతికొచ్చే సమయంలో మోసపోయామని గుర్తించి లబోదిబోమంటున్నారు. తాజాగా.. చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలోని రైతులు సీడ్ కంపెనీ వారు సూచించిన **45, 47** మగరకం వరి విత్తనాలను ప్రయోగాత్మకంగా వేశారు. కంపెనీ హామీపై నమ్మకంతో సుమారు **40** మంది రైతులు దాదాపు **100** ఎకరాలలో విత్తనం వేశారు. అయితే పంట కోత సమయానికి పంట ఎండిపోవడం, గొలుసులు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక్కో ఎకరాకు **25** నుంచి **30** వేల రూపాయలు ఖర్చు పెట్టాము" అని ఆవేదన వ్యక్తం చేశారు.

చేగుంట, సిరి న్యూస్






# కదిలిన యంత్రాంగం

కల్వర్టును పరిశీలించిన అధికారులు

హత్నూర మండలం సిరిపురం గ్రామ సమీపంలో ఉన్న భీమ్లాతాండకు వెళ్లే రోడ్డు కల్వర్టును అధికారులు సోమవారం సందర్శించారు. శుక్రవారం సిరి దినపత్రికలో కొత్త రోడ్డు పాత పనితనం. కూలిపోయిన భీమ్లా తాండకు వెళ్లే రోడ్డు కాల్వర్టు. అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి పంచాయితీ రాజ్ ఏ ఈ , (హత్నూర అడిషనల్ చార్జ్) గా ఉన్న అధికారి జి అరవింద్ పరిశీలించి. ఈ బ్రిడ్జి నిర్మాణం ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నిర్మించారని తెలిపారు.ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కి సంబంధించిందని తెలిపారు.

- హత్నూర, (సిరి న్యూస్)



# వెస్లీ రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ అందజేత

- తాజాగా సుమారు **20** మందికి చెల్లింపు
- ఇప్పటి వరకు **40** మందికి గ్రాట్యుటీ అందజేత

**(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్):** చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ డయాసిస్ పరిధిలోని వెస్లీ విద్యాసంస్థల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ విడతల వారీగా అందిస్తున్నారు. వెస్లీ ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపు విషయంలో జరిగిన అన్యాయాన్ని సిరి దినపత్రిక వరుస కథనాలను ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎస్ఐ డయాసిస్ యాజమాన్యం స్పందించి గతంలో 21 మందికి గ్రాట్యుటీని చెల్లించింది. తాజాగా సుమారు మరో 20 మందికి గ్రాట్యుటీ డబ్బులను బాధితులకు అందించడం జరిగింది. ఈ మేరకు సీఎస్ఐ ట్రెజరర్ విమల్ సుకుమార్ తన కార్యాలయంలో చెక్కులను అందించారు. వీరంతా హైదరాబాద్‌లోని వెస్లీ పాఠశాలకు చెందిన మహిళా రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారు. అంతేగాకుండా మిగతా వారికి కూడా చెల్లింపులు చేయనున్నట్లు తెలుస్తోంది.

# మత్స్యకారుల అభ్యున్నతికి పెద్దపీట

- ఎమ్మెల్యే రోహిత్ రావు

4



# రైతులకు ఇబ్బందులు లేకుండా పంటల కొనుగోళ్ల నిర్వహణ



## మంత్రుల సూచనలు, కలెక్టర్ల సమీక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్):** హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల, సహకార, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ధాన్యం సేకరణతో పాటు పత్తి, మొక్కజొన్న, సోయా చిక్కుడు కొనుగోళ్లపై సమగ్ర సమీక్ష చేపట్టారు. పత్తి కొనుగోలులో సీసీఐ కొత్త నిబంధనల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్లు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఎకరాకు 7 క్వింటాల పత్తి కొనుగోలు పరిమితిని 12 క్వింటాలకు పెంచేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. అలాగే వర్షాల కారణంగా రంగు మారిన సోయా చిక్కుడు కూడా కొనుగోలు చేయాలని కేంద్రానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలులో ఎకరాకు 18.5 క్వింటాల నుంచి 25 క్వింటాల వరకు పరిమితి పెరగడంతో రైతులు సంతృప్తిగా ఉన్నారని జిల్లా కలెక్టర్లు తెలిపారు. నవంబర్ నెల పంటల సేకరణకు కీలకమని, జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల సూచించారు. మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సీఎస్ రామకృష్ణారావు జిల్లాల వారీగా కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీలు, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మిల్లర్లు, కాంట్రాక్టర్లు, హమాలీల అంశాలపై ఎలాంటి ఆటంకాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రులు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

### పంటల కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
### –జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హెచ్చరిక




రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం, పత్తి, సోయా చిక్కుడు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్రాల్లో అవసరమైన ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీలు, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పిపిసి సెంటర్ ఇన్‌చార్జీలు ధాన్యం కొనుగోలు వివరాలు వెంటనేఆన్లైన్ నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి పంపించే ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే స్వీకరించి, ఆన్లైన్ ఎంట్రీలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతు వేదికల వద్ద కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ సమస్యలు రాకుండా ఏఈఓలను ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో సోయా చిక్కుడు 7, మొక్కజొన్న 9 కొనుగోలు సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పంటల కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, పిడిడిఆర్డిఓ జ్యోతి, డిఎస్ఓ బాల సరోజ, డిఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

---

# వర్షాలలో దెబ్బతిన్న రోడ్ పనులు చేపట్టాలి

- ఎన్నికల విధులు నిర్లక్ష్యం చేయొద్దు
- జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ పనులు ను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరంజిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి పరిధిలోని రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. టెండర్లు పూర్తయిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించోదన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు బిఎల్ఓ లను బిఎల్ఓ సూపర్వైజర్లను సరిగా మానిటర్ చేయకపోవడం వల్ల అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడం లేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఇంకా కొంతమంది బిఎల్వోలు తమ ఆన్లైన్ ఆప్ లో ఇప్పటికీ లాగిన్ కాలేదని అలాంటి సమస్యలు ఇకముందు పునరావృతం కావద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో టి ఎస్ బి పాస్ కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాసిల్దార్ల నుండి మున్సిపల్ కమిషనర్ల నుండి కలెక్టరేట్కు వచ్చే ఫైళ్ళలో పూర్తి సమాచారంతో పంపాలనిఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ,డిఆర్ఓపద్మజ రాణి, సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రజల సమస్యల పరిష్కారానికై గ్రీవెన్స్ డే, ప్రజావాణి

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాది సమస్యను ఓపికగా విని, ఎస్.హెచ్.ఓ లకు ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని ఎస్.హెచ్.ఓ లకు సూచించడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, స్వచ్ఛందంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా వచ్చిన ఫిర్యాదుల స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎస్పి అన్నారు.





# నకిలీ విత్తనాలపై నజరేదీ?

- సీడ్ కంపెనీ విత్తనాలు వాడిన రుక్మాపూర్ రైతులు
- తీవ్రంగా నష్టపోయిన వైనం
- సుమారు 100 ఎకరాల్లో పంట నష్టం
- సైంటిస్టులకు పంపిస్తామంటున్న వ్యవసాయ అధికారులు

నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అంటగట్టేందుకు అక్రమ వ్యాపారులు పొరుగు రాష్ట్రాల నుంచి విత్తనాలను తెచ్చి వ్యాపారాన్ని సాగిస్తున్నారు. యేటా ముమ్మర తనిఖీల నిర్వహిస్తూ వ్యవసాయ, పోలీసు టాస్క్‌ఫోర్స్ నకిలీ విత్తనాలను పట్టుకుంటున్నా వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. బ్రాండెడ్ విత్తనాల కంపెనీ కంటే అదే నాణ్యత గల విత్తనాలను తక్కువ రేటుకు ఇస్తామని రైతులను నమ్మించి మోసం చేస్తున్నారు. యేటా ప్రభుత్వం, అధికారులు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నా నకిలీ విత్తన విక్రయదారుల దందాకు చెక్ పడటం లేదు. దీంతో రైతులు నకిలీ విత్తన విక్రయదారుల మాయమాటలకు మోసపోతున్నారు. పంట చేతికొచ్చే సమయంలో మోసపోయామని గుర్తించి లబోదిబోమంటున్నారు. తాజాగా.. చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలోని రైతులు సీడ్ కంపెనీ వారు సూచించిన 45, 47 మగరకం వరి విత్తనాలను ప్రయోగాత్మకంగా వేశారు. కంపెనీ హామీపై నమ్మకంతో సుమారు 40 మంది రైతులు దాదాపు 100 ఎకరాలలో విత్తనం వేశారు. అయితే పంట కోత సమయానికి పంట ఎండిపోవడం, గొలుసులు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక్కో ఎకరాకు 25 నుంచి 30 వేల రూపాయలు ఖర్చు పెట్టాము" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**చేగుంట, సిరి న్యూస్**

## నకిలీ విత్తనాలతో భారీగా నష్టపోయిన రైతులు..

ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడి వస్తుందని ఆశతో చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలోని రైతులు సీడ్ కంపెనీ వారు సూచించిన 45, 47 మగరకం వరి విత్తనాలను ప్రయోగాత్మకంగా వేశారు. కంపెనీ హామీపై నమ్మకంతో సుమారు 40 మంది రైతులు దాదాపు 100 ఎకరాలలో విత్తనం వేశారు. అయితే పంట కోత సమయానికి పంట ఎండిపోవడం, గొలుసులు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, కంపెనీ వారు ఇది దొడ్డు రకం విత్తనం అంటూ అధిక దిగుబడి వస్తుందని చెప్పడంతో నమ్మి వేశారు. కానీ పంట కోత సమయానికి చాలా పొలాల్లో ఒక్కటి రెండు పిలకలు మాత్రమే రావడంతో, కొంతమంది రైతుల పొలాల్లో మాత్రం పంట పూర్తిగా ఎండిపోయిందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ లాభం రావడం దేవుడే తెలుసు , కానీ కనీసం పెట్టిన పెట్టుబడీ తిరిగి రాలేదు. ఒక్కో ఎకరాకు 25 నుంచి 30 వేల రూపాయలు ఖర్చు పెట్టాము" అని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం మీద ఈ నకిలీ విత్తనాల కారణంగా రుక్మాపూర్ గ్రామంలో సుమారు 40 మంది రైతులకు దాదాపు 20 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని చెప్పారు. విత్తనాలు అందించిన సీడ్ కంపెనీ సూపర్వైజర్ ఫోన్ లేపడం లేదని, గ్రామానికి కూడా రాకుండా పోయాడని రైతులు ఆరోపించారు. రైతులు తెలిపిన ప్రకారం పిలకలు తక్కువగా వస్తున్నాయని ఫోన్ చేసినప్పుడు సూపర్వైజర్ చెప్పిన మందు కొనుగోలు చేసి పొలానికి పిచికారి చేసాం, కానీ దాంతో పంట పూర్తిగా మాడిపోయింది అని మేకల శ్రీనివాస్, గణేష్, లక్ష్మి, రామచంద్రం, మోహన్ తదితరులు తెలిపారు.సదరు సీడ్ కంపెనీపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని అధికారులు, పోలీసులు వెంటనే స్పందించాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ మ్యాకల పరిమేష్, జిల్లా ప్రజవాణి లొ జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయగా వెంటనే స్పందించి జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాధికారి హరిప్రసాద్ ను ఆదేశించారు, వాడు ఉక్మాపూర్ గ్రామంలో ఉన్న పంట పొలాలను పరిశీలించి పరీక్షలు నిమిత్తం హైదరాబాద్ కు తరలించామని తెలిపారు.





## వ్యవసాయ శాఖ అప్రమత్తం చేస్తున్నా..

వ్యవసాయ శాఖ అప్రమత్తం చేస్తున్నా రైతులు నకిలీ విత్తనాల బారిన పడుతున్నారు. వారి అవసరాల మేరకు దుకాణాల్లో విత్తనాలు దొరకని వారు నేరుగా ఊరికి లేదా ఇంటికి వచ్చి విక్రయిస్తున్నారని, ధర తక్కువ... దిగుబడి ఎక్కువ అనే భావనతో కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు విత్తనాలు లభ్యమైనా నాటిన తర్వాత అవి మొలకెత్తక రైతులు మోసపోతారని అధికారులు చెబుతున్నారు. ఒకే కంపెనీ అనిగాకుండా అందుబాటులో ఉన్న నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. ఎక్కడ విత్తనాలను కొన్నా ప్యాకెట్‌పై ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చూడాలని, అందులో బ్యాచ్ నంబరు, కంపెనీ చిరునామాలను ధ్రువీకరించుకోవాలని సూచిస్తున్నారు. మోసం జరిగినట్లు తేలితే తమకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. అధికారులు అవగాహన కల్పిస్తున్నా నకిలీ మాఫియా మాత్రం రైతులను టార్గెట్ చేస్తూ.. మోసాలకు పాల్పడుతుంది.. ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాల్సిన టాస్క్ ఫోర్స్ అధికారులు తూతూ మంత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారు. అంతిమంగా రైతులు నష్టప ోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపి.. విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు..

# మత్స్యకారుల అభ్యున్నతికి పెద్దపీట

- కొంటూరు చెరువును సుందరికరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ
- ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు
- పేదలకు సన్న బియ్యంతో కడుపు నింపుతున్నాం
- మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్, నవంబర్ 10(సిరిన్యూస్)** ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తామని మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. సోమవారం రాజ్ పల్లి,మల్కాపూర్ తండా,కొంటూర్ గ్రామలలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కోంటూర్ లో ఏర్పాటు చేసిన సమావేశములో మాట్లాడుతూ..రూ 35వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, గృహ లక్ష్మి,మహాలక్ష్మి పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటు వంటి 100% రాయితీతో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మెదక్ మండలం కోంటూర్ పెద్దచెరువులో 1,84,500 చేప పిల్లలు సంబంధిత మత్స్య శాఖ అధికారులు మత్స్య సహకార సంఘ సభ్యులతో కలిసి విడుదల చేశారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో మాట్లాడారు.మెదక్ శాసన సభ నియోజకవర్గ పరిది లోని (546) చెరువు లు కుంటలలో (రూ.200.88) విలువ గల (211.39) లక్షల చేప పిల్లలు సరఫరా చేయబడునని తెలిపారు. ఇందులో భాగంగా (39) పెరినియల్ చెరువులలో (63.28) లక్షల 80-100ఎం ఎం సైజు గల చేపపిల్లలు మరియు (507) సిసనల్ చెరువులలో (148.10) లక్షల 35-40ఎం ఎం సైజు గల చేపపిల్లలు విడుదల చేయబడునన్నారు. అదేవిదముగా జిల్లాలోని (1728) చెరువు లు కుంటలు మరియు పోచారం, హల్దీవాగు ప్రాజెక్టులలో రూ.(488.75) లక్షల విలువగల (550.88) లక్షల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. (82) పెరినియల్ చెరువులలో (132.43) లక్షల 80-100ఎం ఎం సైజు గల చేపపిల్లలు మరియు (1646) సిసనల్ చెరువులలో (418.45) లక్షల 35-40ఎం ఎం సైజు గల చేపపిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని (309) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (16,820) సభ్యులకు జీవనోపాది కలుగుట వలన వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. మెదక్ శాసన సభనియోజకవర్గ పరిధిలోని (98) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (6762) సభ్యులకు జీవనోపాధి కలుగుట వలన ఎంతో సంతోషిస్తున్నామన్నారు. జిల్లా ప్రజలకు తాజా చేపల మాంసము పుష్కలముగా లభిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎం రామకృష్ణ, అధ్యక్షులు ఎల్ల బోయిన ప్రశాంత్, డైరెక్టర్ జి దేవేందర్,జి అంజయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ చౌదరి బెండ రమేష్ చిలుముల హన్మంత్ రెడ్డి ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుచి కోసం కాదు.. ఆరోగ్యం కోసం ఆహారం తీసుకోవాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి



**చిలిపిచేడ్ నవంబర్ 10, సిరి న్యూస్ :** ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రతి వ్యక్తి రుచి కోసం కాదు ఆరోగ్యం కోసం అన్ని రకాల ఆహార పదార్థాలు తినాలని ముఖ్యంగా స్థానికంగా దొరికే ఆకుకూరలను తిని ఆరోగ్యంగా ఉండాలన్నారు నర్సాపూర్ ఎమ్మెల్యే సుందర లక్ష్మారెడ్డి.చిలిపిచేడ్ నవంబర్ 10 రుచి కోసం కాదు ఆరోగ్యం కోసం ఆహారం తీసుకోవాలని అలాగే ఆకుకూరలు కూరగాయలు తినడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో నర్సాపూర్ ప్రాజెక్టు పరిధిలో మండల ఐసీడీసీ సూపర్వైజర్ సంతోషి మాత ఆధ్వర్యంలో పోషక మాస వార్షికోత్సవాలు బాల్య వివాహాలపై నిషేధ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రుచి కోసం కాదు ఆరోగ్యం కోసం అన్ని రకాల ఆహార పదార్థాలు తినాలని ముఖ్యంగా స్థానికంగా దొరికే ఆకుకూరలను తిని ఆరోగ్యంగా ఉండాలన్నారు ప్రతి ఆడపిల్లను చదివించి ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాలని చదువులు చదివించి వారికి ఉద్యోగాలు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేస్తే రాబోయే కాలంలో మంచి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేసుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడీ టీచర్లు తయారుచేసిన న్యూట్రిషన్ స్టాల్స్ ను అన్నిటిని చూసి అభినందించారు. అనంతరం పోషక అభిమాని కార్యక్రమంలో ఉత్తమ అంగన్వాడి టీచర్ కు ఆశ APM, CA, CC పంచాయతీ కార్యదర్శి AMN మెడికల్ ఆఫీసర్ హెల్త్ సూపర్వైజర్ పారిశుద్ధ్య కార్మికులకు, ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డి డబ్లుఓ హేమ భార్గవి మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని దీని కోసం ప్రతి ఒక్కరూ సహాయం సహకారం కచ్చితంగా ఉండాలని కోరారు అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష్ మాత, ఆర్ ఐ సునీల్ సింగ్, ఎంపీడీవో ప్రవీణ్ నాయక్, ఏపిఎం గౌరీ శంకర్, వైద్యాధికారి శ్రీకాంత్, ఎస్సై నర్సింలు, ఎన్జీవో సునీత, పంచాయితీ కార్యదర్శులు, సీఏలు, సీసీలు, ఆశాలు అంగన్వాడీ టీచర్లు, ఐసిడిసి సిబ్బంది, షీటిమ్, సఖి టీం గ్రామస్తులు పాల్గొన్నారు.








# ప్రజా సమస్యలు పరిష్కరించాలి



- అధికారులు చురుకుగా వ్యవహరించాలి
- ప్రజావాణి కి 31 దరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్):** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజ రాణిలతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలి. పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తుదారు లకు సరైన సూచనలు అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 31 దరఖాస్తులు స్వీకరించబడ్డాయని, వాటిని సంబంధిత శాఖలకు పంపించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ ఓ జానకి రెడ్డి, పిడి, డిఆర్ డిఓ జ్యోతి, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, సంక్షేమ శాఖల అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.




# సస్పెండ్ చేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

### సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** యూనియన్ పెట్టుకున్నారనే కక్షతో కార్మికులను విధుల్లో నుంచి బిస్లరీ కంపెనీ యాజ మాన్యం తొలగించిందని, తొలగించిన కార్మికు లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. బిస్లరీ, మైక్రో బాక్స్ కంపెనీలలో కార్మికు లు తమ సమస్యల పరిష్కారం కోసం యూనియన్ పెట్టకుంటే కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించడానికి నిరసిస్తూ.. సోమవారం సీఐటీయూ ఆద్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్బంగా చుక్క రాములు మాట్లాడుతూ పరిశ్రమల్లో కార్మికులు చట్టబద్దం గా యూనియన్ పెట్టుకుంటే రాజ్యాంగ బద్దమైన హక్కును సహించకుండా పాశమైలారం పారిశ్రా మిక ప్రాంతంలోని బిస్లరీ ఇంటర్నే షనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో యూనియన్ పెట్టుకున్నారనే సాకుతో ఐదు మంది యూనియన్ నాయ కులను ఉద్యోగం నుంచి తొలగించారు. అదే విధంగా కొండాపూర్ మండలంలో మైక్రో బాక్స్ అనే కంపెనీలో సీఐటీయూ యూనియన్ పెట్టకున్నారని 13 మంది కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించారన్నారు. దీనిపై లేబర్ అధికారులకు, కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు. చట్టాలు అమ లు చేయకపోతే చట్టాన్ని రక్షించాల్సిన యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉంటుందో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనేక కంపెనీలలో వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా యూబీ నైజాం బీరు కంపెనీ ఉత్పత్తి ఆపివేశారు. ఎవరి అనుమతి తీసుకుని ఉత్పత్తి ఆపివేశారని ప్రశ్నించారు. మీకు కార్మిక చట్టాలు వర్తించవా. .ఉత్పత్తి ఆపివేయడం వల్ల 200 మంది కాంట్రాక్టు కార్మికుల ఉపాధి కోల్పోయారని తెలిపారు. బీరు ఇండస్ట్రీలో కోట్ల రూపాయల లాభాలు సంపాధించే మీరు కాంట్రాక్టు కార్మికులు మీకు భారమ య్యారా అంటూ ప్రశ్నించారు. ఇవాలా కాంట్రాక్టు కార్మికులు లేకుండానే ఉత్పత్తి చేశారా అన్నారు. ఆర్చ్ ఫార్మాలో అనే కంపెనీలో దాదాపు 11 నెలల నుంచి వేతనాలు యాజమాన్యం ఇవ్వడం లేదని, ఒకనెల పనిచేస్తే మరుసటి నెల వేతనం ఇవ్వాలి కదా అన్నారు. వేతనాలు ఇవ్వాలని చట్టాలు చెబుతున్నా ఇంత దారుణంగా నగ్నంగా కార్మిక చట్టాల ఉల్లంఘన ఈ సంగారెడ్డి జిల్లాలో జరిగితే ఇక్కడ ఉండే లేబర్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వేతనాలు ఇవ్వకుంటే రాష్ట్రంలో ఉన్న కమీషనర్, జేసీఎల్, డీసీఎల్, కార్మికశాఖ మంత్రి ఏం చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికుల శ్రమను దోచుకుంటు న్న యాజమాన్యాల్ని కట్టడి చేయడంలో ప్రభు త్వాలు, యంత్రంగా ముందుకు రాకపోతే సీఐటీ యూ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మిలిటెంట్ గా ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, వివాధాలను శాంతి యుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లిఖార్జున్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీరం మల్లేశం, జి.సాయిలు, జిల్లా కోశాధికారి కే. రాజయ్య జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, ప్రవీణ్ పాండురంగారెడ్డి, బాగారెడ్డి, నాగేశ్వర్ రావు, మైపాల్ యాదగిరి, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఎ.నాగభూషణం పాల్గొన్నారు.

# కష్టపడి పండించిన పంటను దళారులకు అప్పగించొద్దు

- టిజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్):** కంది, సంగారెడ్డి మండలాలలో వనకాలం వడ్ల కొనుగోలు కేంద్రాలను టిజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ప్రతి రైతు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అప్పగించొద్దని, తెలంగాణ ప్రభుత్వం వడ్లకు మద్దతు ధర ఇస్తుందని, ఏ గ్రేడ్ 2389, సాధారణ రకం గ్రేడ్ 2369, సన్నవడ్లకు 2389 బోనస్ 500, మొత్తం 2889 గా ఇస్తుంది, కావున ప్రతి ఒక్క రైతు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని వారు అన్నారు. బోనస్ కు కావలసిన పత్రాలు, కొత్త పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డ్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, తాళ్లపల్లి మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ హాషం, లక్ష్మారెడ్డి, ప్రభుత్వ అధికారులతో పాటు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో సమస్యల వెల్లువ

**మెదక్ నవంబర్ 10 (సిరిన్యూస్) :**ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 75 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందులో భూభారతి 34,పెన్షన్14 ,ఇందిరమ్మ ఇండ్లు 5,ఇతర 26 దరఖాస్తులు వచ్చాయన్నారు. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 75 మంది దరఖాస్తుదారులతో అదనపు కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిఆర్ఓ భుజంగరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చేగుంట నవంబర్ 10,సిరి న్యూస్) :**చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామానికి చెందిన పాలిటి రాజు తల్లి లక్ష్మి మరణించిన విషయం తెలుసుకొని, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అన్నివేళలా ఆదుకుంటానని, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం, 50 కేజీ ల బియ్యం అందజేశారు, ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడియారం ప్రభాకర్, పెద్దపోత చంద్రం ,గోరి మిండ్ల శ్రీనివాస్, కత్తుల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

## కావేటి యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**చేగుంట నవంబర్ 10,సిరి న్యూస్) :** చేగుంట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కావేటి యాదయ్య మరణించిన విషయం తెలుసుకొని వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి,ఈ కార్యక్రమం లో మోహన్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గణేష్, రవి, శ్రీకాంత్, మహేష్, యాదయ్య, బాల్ రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జల పుష్పాలు ఏవి?

- చెరువులు కుంటలు నిండిన పంపిణీ చేయని చేప పిల్లలు
- ఆందోళనలో ఉమ్మడి మండలం లోని మత్స్యకారులు



**వెల్దుర్తి నవంబర్ 10, (సిరి న్యూస్) :** భారీ వర్షాలతో ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని హల్దీ ప్రాజెక్టు, దేవతల చెరువు, తో పాటు అన్ని గ్రామాలలో చెరువులు కుంటలు నిండు కుండలా మారాయి. ప్రతి సంవత్సరం జూలై ఆగస్టు మాసాలలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కానీ ఈ సంవత్సరం నవంబర్ మాసం వచ్చిన ఇప్పటివరకు చేప పిల్లలు చెరువులు కుంటలలో వేయకపోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని ప్రాజెక్టు అలాగే చెరువులు కుంటల కు భారీ వర్షాలతో జలకల సంతరించుకుంది. ఉమ్మడి మండలంలోని సుమారు 500 కుటుంబీకులు వీటిపైనే ఆధారపడి జనజీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి నవంబర్ నెల వచ్చిన చేప పిల్లల పంపిణీ చేయకపోవడంతో కొంతవరకు మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందజేసి ఉమ్మడి మండలంలోని చెరువుకుంటలలో చేప పిల్లలు పంపిణి చేసేటట్టు చూడాలని మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మంగిలిపల్లి బాలరాజు అధికారులను కోరారు.



# సీఎం రిలీఫ్ ఫండ అందజేత



**చిలిపిచేడ్ నవంబర్ 10 సిరి న్యూస్) :** నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ చిలిపిచేడ్ మరియు కౌడిపల్లి మండలం చిలిపిచేడ్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి సీఎంఆర్ఎఫ్ చెక్కులు కు చెందిన లబ్ధిదారులు అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన ₹ 2,10,000 చెక్కులు సోమవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సువిధ లక్ష్మారెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు దుర్గారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, ఎంసి విట్టల్, శ్రీకాంత్ రెడ్డి తదితరు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి



**మనోహరాబాద్, నవంబర్ 10. సిరి న్యూస్) :** మూతపడ్డ పరిశ్రమలలో ప్రాంగణాలలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మండలంలోని కాలకల్ గ్రామ శివారులో ఉన్న టీఎం టైర్, ట్యూబ్స్ లిమిటెడ్ పరిశ్రమలు గత కొన్నేళ్ల నుండి మూతపడ్డాయి. ఈ ప్రాంగణాలలో అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా, అటు హెచ్ఎండిఏ, ఇటు గ్రామ పంచాయతీ ల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని గ్రామ నాయకులు ఇంద్రసేనా యాదవ్, పురం గిరిధర్ ముదిరాజ్, సునీల్ కుమార్, పెంటయ్య యాదవ్, బంటు నాగేష్, ఉట్ల రమేష్ తదితరులు తెలిపారు. గ్రామపంచాయతీ నిబంధన ప్రకారం కాకుండా పరిమితికి మించి ఎక్కువ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. అలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శికి వారు ఫిర్యాదు చేశారు.



- ప్రజావాణిలో 11 ఫిర్యాదులు
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**మెదక్ నవంబర్ 10 (సిరిన్యూస్)** :మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ గారికి తెలియజేశారు. మొత్తం 11 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి. చట్టబద్ధ మార్గంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. ప్రజల భద్రత, శాంతి కాపాడటం మరియు వారితో మరింత దగ్గరగా ఉండటం ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వేగవంతంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.



# అనుమానస్పదంగా కార్మికుడు మృతి



**మనోహరాబాద్, నవంబర్ 10. సిరి న్యూస్) :** అనుమానస్పదంగా కార్మికుడు ముఖ్యంగా సంఘటన మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రామ్ చరణ్ ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక వాడలో ఉన్న ఓ పరిశ్రమలో కార్మికునిగా పనులు చేస్తూ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం గ్రామంలో ఉన్న కల్లు దుకాణంలో కల్లు సేవించి గ్రామ శివారులో అనుమానస్పదంగా మృతి చెందాడని తెలిపారు. గ్రామంలోనీ కల్లు దుకాణం లో అధిక మోతాదులో కల్లులో మందు కలపడంతో తాగి ఊగుతున్నారని గ్రామస్తులు తెలిపారు. అలాగే గ్రామంలో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు ఏర్పాటు కావడంతో తెల్లవారుజామున నుండి అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తూ ఊగుతున్నారని తెలిపారు. మృతి చెందిన కార్మికుడు కల్లు తాగా లేదా మద్యం సేవించా మృతి చెందాడా అని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై సుభాష్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఎంపీడీఓను సన్మానించిన
# బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విష్ణు



**నార్సింగి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ నార్సింగి పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి పార్టీ నాయకులతో పాటు నూతన ఎంపీడీఓ వంగ ప్రీతి ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ను శాలువ తో సన్మానించి, పూల మొక్క అందజేశారు. మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని విష్ణు కోరారు. దానికి స్పందించిన ఎంపీడీఓ తాను అన్ని విధాలా మండలాన్ని అభివృధి చేయడానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని అందుకు నాయకులు, ప్రజల నుంచి సహకారం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఈరప్ప ఓం ప్రకాష్ యాదవ్, నాగవర్ధన్, వెంకటేష్, వేణు, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి రామిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**మనోహరాబాద్, నవంబర్ 10. సిరి న్యూస్) :** మండలంలోని జీడిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం శ్రీ లక్ష్మీ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే ప్లేట్లను పంపిణీ చేశారు. శ్రీ లక్ష్మీ రామిరెడ్డి కుమారుడైన మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డి కవిత దంపతులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైపాల్ రెడ్డి నెలకొల్పిన శ్రీ లక్ష్మీ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మానవసేవయే మాధవ సేవ అని అభివర్ణించారు. ముందు ముందు ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి రాజకీయంలో ఎన్నో పదవులు చేపట్టి ప్రజల మన్ననలను పొందాలని మైనంపల్లి సూచించారు. ఈ ట్రస్టు ద్వారా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చురగొన్నారని ఆయన గుర్తు చేశారు. రేపటికి రాజకీయంలో మంచి గుర్తింపు పొంది మరెన్నో పదవులను అధిరోహిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ నాయకుడు గణేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషి

- సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

**మనోహరాబాద్, నవంబర్ 10. సిరి న్యూస్) :** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కృషి ఫలితంగా బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయిందని పరికి బండ తాజా మాజీ సర్పంచ్ పూల అర్జున్, గౌతోజి గూడెం గ్రామ తాజా మాజీ సర్పంచ్ పంచమి రేణుకుమార్ లు తెలిపారు. గ్రామానికి చెందిన రమేష్ అనారోగ్య కారణాలవల్ల కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. ఈ విషయమై ఎమ్మెల్యే దృష్టికి తేగా స్పందించిన ఆమె సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారని వారు తెలిపారు. మంజూరైన రూ. 1,97 లక్షల చెక్కును సోమవారం బాధితునికి అందజేశారు అన్నారు.



## ఆటోను తప్పించబోయి
# టీస్టాల్‌లోకి దూసుకెళ్లిన కారు




**నార్సింగి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వల్లూరు గ్రామం వద్ద జాతీయ రహదారి 44 పై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాదు నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఒక కారు ముందు అకస్మాత్తుగా వచ్చిన ఆటోను తప్పించబోయే క్రమంలో డ్రైవర్ కారు పై నియంత్రణ కోల్పోయాడు. దీంతో అదుపు తప్పిన కారు రహదారి పక్కన ఉన్న టీ కొట్టు, కిరాణా దుకాణం లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకరికి గాయాలు కాగా ఒక ద్విచక్ర వాహనము ధ్వంసం అయింది. సమాచారం తెలుసుకున్న నార్సింగి ఎస్ఐ బీమరి సృజన స్టేషన్ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

## అందెశ్రీ మరణం

# తెలంగాణ ప్రజలకి తీరని లోటు



- అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు
- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట్ నవంబర్ 10 ( సిరి న్యూస్)** :తెలంగాణ సాహితీ శిఖరం, ప్రజల కవి అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించింది అని శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందెశ్రీ మరణం సాహితీ లోకానికే కాదు మన అంధరికి తీరని లోటు. తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు, నిత్యం పేదల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి అతను అని అన్నారు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతమైన "జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా అన్నారు.

# అంగరంగ వైభవంగా శివుడికి పూజ



- అన్నదానంలో పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు

**వెల్దుర్తి నవంబర్ 10 (సిరిన్యూస్):** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం వెల్దుర్తి మండలం జలాల్పుర్ గ్రామం శ్రీ కాళి కామాత దేవాలయం ఆవరణలో గల 360 శివ లింగా ల రుద్ర అభిషేకం పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి. అనంతరం శాలువతో సన్మానించిన ఆలయ కమిటీ చైర్మన్ కావేరి సత్యనారాయణ... ఇట్టి కార్యక్రమానికి అన్నప్రసాదము అందించినవారు ఇండియన్ గ్యాస్ నిర్వాకులు వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి దంపతులు. అన్నదాన కార్యక్రమానికి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు... ఈ సందర్భంగా చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమితో పాటు నెల రోజులపాటు జరిగిన ప్రత్యేక పూజలు, సందర్భం గా భక్తుల సహకారం తో ఈ అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరిగిందన్నారు... ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి... నెల రోజులపాటు సేవలందించిన వారందరికీ...భక్త బృందానికి ఆ శివుడి ఆశీస్సులు ఉంటాయని అయన తెలిపారు... ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్త బృందం పాల్గొన్నారు..

# ఆర్మీ సహాయ సహకారాలకు చేయూత నిద్దాం

- జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్






**మెదక్ నవంబర్ 10 (సిరిన్యూస్) :** ఆర్మీ,సహాయ సహకారాలు అందించి ఆర్ధికంగా సహకరిద్దామని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో భారత స్కౌట్ అండ్ గైడ్స్ వారి వారోత్సవాల్లో భాగంగా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆవిష్కరించిన స్టిక్కర్స్ ను పాఠశాల స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు విక్రయించగా వచ్చే డబ్బులను ఆర్మీ, సహాయ సహకారాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు..భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ లో శికష్ణ పొందిన వారు పాఠశాల,ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలో విక్రయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఈ ఓ రాధకిషన్, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఇప్ప రాజేందర్,నాగరాజు,జ్యోష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ

# ఉద్యమ పిడికిలి అందేశ్రీ

- మెతుకు సీమతో అందేశ్రీకి విడదీయరాని అనుబంధం
- మెదక్ లో ఘన నివాళి




**మెదక్ నవంబర్ 10 (సిరి న్యూస్) :**తెలంగాణ అస్తిత్వ ఉద్యమానికి బిగిసిన పిడికిలి అందేశ్రీ అని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బి.కొండల్ రెడ్డి, తెలంగాణ ఎన్ జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్, సీనియర్ కాంగ్రెస్ నేత మధుసూదన్ రావు కొనియాడారు.సోమవారం మెదక్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద అందేశ్రీ చిత్రపటానికి పూల మాల వేసి ప్రజా సంఘాలు నివాళులర్పించాయి. సాహితీ రంగంతోపాటు తెలంగాణ ఉద్యమ నినా దాన్ని బిగిసిన పిడికిలిలా మార్చిన ఘనత అందేశ్రీకి దక్కుతుందని వక్తలు కీర్తిం చారు. అందేశ్రీకి మెతుకు సీమతో విడదీయరాని అనుబంధం ఉందని వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నాగరాజు, శంకర్ దయాల్ చారి,మానవ హక్కుల వేదిక నేత షేక్ అహ్మద్, డీబీఎఫ్ నేతలు రామస్వామి, దయాసాగర్,గాడి రమేష్ నాయకులు మనోహర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం పట్ల సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి సంతాపం

- అకాల మరణం పట్ల దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి దిగ్భ్రాంతి



**చేగుంట నవంబర్ 10, సిరి న్యూస్) :** ప్రముఖ కవి, 'జయ జయ హే తెలంగాణ..' ఉద్యమ గీత రచయిత, డా.అందెశ్రీ మరణం పట్ల దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణం పట్ల విచారం తెలుపుతూ తన సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో, కవిగా తన పాటలతో, సాహిత్యంతో, కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరనిలోటని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉద్యమ కాలంలో అందెశ్రీ తో తనకున్న అనుబంధాన్ని సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అందెశ్రీ మరణంతో శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.దివంగత అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీనివాస్ రెడ్డి ప్రార్థించారు.

# అందెశ్రీ మరణం పట్ల మాజీ సర్పంచ్ సంతాపం



**చేగుంట నవంబర్ 10 (సిరి న్యూస్) :**అందెశ్రీ అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్. ప్రముఖ కవి, 'జయ జయ హే తెలంగాణ' ఉద్యమ గీత రచయిత డా. అందెశ్రీ మరణం పట్ల తాజా మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ దిగ్భ్రాంతితో విచారం వ్యక్తం చేస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటనీ అందెశ్రీ తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అందెశ్రీ మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్. తాజా మాజీ సర్పంచ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# మాది పేదల సంక్షేమ ప్రభుత్వం

- మెదక్ అభివృద్ధిలో రాజీలేదు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే లక్ష్యం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ ప్రతినిధి నవంబర్ 10 (సిరి న్యూస్) :** మాది పేదల సంక్షేమ ప్రభుత్వమని,మెదక్ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ స్పష్టం చేశారు. సోమవారం మెదక్ మండలం లోని ఖాజీపల్లి, కొంటూరు,తిమ్మానగర్, చీపురు దుబ్బతండా లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. చీపురు దుబ్బ తండాలో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాది పేదల ప్రభుత్వమని..తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ లో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గ భవాని దేవాలయం, ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన మెదక్ చర్చి ల అభివృద్ధికి గత ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత బంధు, బిసి బంధు ఇస్తామని బిఆర్ఎస్ నేతలు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో మెదక్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కబ్జా చేశారన్నారు. ఈ సందర్బంగా ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. హవేలి ఘనపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేత నోముల శ్రీకాంత్ తండ్రి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో దివ్యంగులకు వచ్చినా చెక్కులను అబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, శంకరప్పా, బొల్లారం రమేష్, నాగరాజు, పరుశరామ్ గౌడ్,ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో
# పల్లవికి ద్వితీయ బహుమతి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** సంగారెడ్డిలో ప్రధానోపాధ్యాయుల సంఘం, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా సైన్స్ కేంద్రంలో జరిగిన పర్యావరణము మానవుల మీద దాని యొక్క ప్రభావం అనే అంశం పైన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలలో రెండవ స్థానంలో నిలిచి ద్వితీయ బహుమతి అందుకున్న జెడ్ పి హెచ్ ఎస్ పెద్ద చేల్మడ పాఠశాల పదవ తరగతి చదువుతున్న ఈ.పల్లవి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా డిసిఈబి సెక్రటరీ లింబాజీ విచ్చేసి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పల్లవిని అభినందించి భవిష్యత్తు ల్లో చదువులో కూడా బాగా రాణించాలని అన్నారు. కార్యక్రమంలో లింబాజీ, సంగారెడ్డి ఎంఈఓ విద్యాసాగర్ చేతుల మీదుగా మెమంటో, సర్టిఫికెట్ ను పల్లవికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంల్లో పాల్గొన్న వారు సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, సిఎంఓ వెంకటేశం, పిజిహెచ్ఎం సంఘం రాష్ట్ర కోశాధికారి తుకారాం, పిజిహెచ్ఎం సంఘం జిల్లా అధ్యక్షులు సంజీవరావు, ఏ ఎం ఓ బాలయ్య, పిజిహెచ్ఎం సంఘం కోశాధికారి సుధాకర్, పిజిహెచ్ఎం కృష్ణయ్య, పిజిహెచ్ఎం పండరినాథ్, న్యాయ నిర్ణేతలు ఎస్సి ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య, కుర్రి చంద్ర శేఖర్ మొదలగువారు పిల్లలు, తల్లిదండ్రులు గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారులను గుర్తించాలి

- శిక్షలు విధించి జైల్లో పెట్టాలి
- మండల మెజిస్ట్రేట్ కే రక్షణ లేనప్పుడు సామాన్య మానవులు పరిస్థితి ఏంటి
- అన్యాయాన్ని ఎత్తిచూపే రిపోర్టర్ పై దాడి చేయడం హేయమైనా చర్య
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్



**అమీన్ పూర్, నవంబర్ 10, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలో ఈ మధ్య కాలంలో బుకబ్జదారుల అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, దొంగ డాకుమెంట్లతో ప్రభుత్వ స్థలాలు ప్రైవేట్ స్థలాలు కబ్జా చేస్తు దౌర్జన్యాలకు ఎగబడుతూ ప్రజలను భయ బ్రాంతులకు గురిచేస్తూ బుకబ్జాలకు పాల్పడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ మండిపడ్డారు. రెండ్రోజుల క్రితం అమీన్ పూర్ తహసీల్దార్ పై దాడి చేయడం, రాత్రివేళలో పత్రిక విలేకరి ఇంటి పైకి వెళ్ళి పోలీసుల ముందే వారిని వారి కుటుంబ సభ్యులను రౌడీ మూకలతో దాడి చేయడం, తీవ్రంగా కండిస్తున్నామని, తక్షణమే బుకబ్జాదారులపై కఠినమైన కేసులు నమోదు చేసి జైల్లలో ఉంచాలని డిమాండ్ చేశారు. ఒక మండల మెజిస్ట్రేట్ అధికారికె రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంది అని, సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ అని పిలవబడే జర్నలిస్టుపై దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు, భూకబ్జాదారులను వెంటనే గుర్తించి వారిపై కఠినమైన శిక్షలు విధించి జైల్లో పెట్టి వారి ఆస్తులు రికవరీ చేయాలనీ డిమాండ్ చేశారు, ఈ విషయంలో త్వరలో జిల్లా ఎస్పీ, కలెక్టర్ మరియు సంబంధిత అధికారులను కలుస్తామని తెలిపారు.

## ప్రముఖ రచయిత అందెశ్రీ మృతిపై ఎమ్మెల్సీ సంతాపం



**అమీన్ పూర్, నవంబర్ 10 (సిరి న్యూస్) :** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) గారి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతు తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన సహజ కవి, జయ జయహే తెలంగాణ పాట రచయిత అందె శ్రీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మ కు శాంతి చేకురాలని ప్రార్థించారు. ఆయన మరణంతో శోక సముద్రం లో మునిగిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అందె శ్రీ మృతి యావత్ తెలంగాణ సాహిత్య లోకానికి, తెలంగాణ సమాజానికి తీరని లోటని తెలిపారు.

## తండ్రి వర్ధంతి రోజున
# కుమారుడు కోమాలోకి






**హత్నూర, నవంబర్ 10, (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో విషాదం నెలకొంది. తండ్రి మూడవ సంవత్సరికం రోజున కుమారుడు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతుండడంతో కుటుంబం శోక స ముద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకి వెళ్తే — కాసాల గ్రామానికి చెందిన కోటంల నిఖిల్ (14) తన తండ్రి కోటంల వెంకటేష్ 3 వ వర్ధంతి సందర్భంగా బంధువులను ఆహ్వానించడానికి కాసాల నుండి దౌల్తాబాద్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో రైతు వేదిక వద్ద సమీపంలోని ఆటోతో ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన నిఖిల్‌ను స్థానికులు తక్షణమే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన కోమాలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు.తండ్రి వర్ధంతి రోజున కుమారుడు ప్రమాదానికి గురవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామమంతా విషాద వాతావరణం అలుముకుంది.

## ప్రజాకవి, రచయిత అందెశ్రీ
# హఠాన్మరణం బాధాకరం

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** 2004 సంగారెడ్డి ధూంధాంతో ఆయన పాటతో నాకు పరిచయమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ పాటలు ప్రజలను చైతన్యపరిచాయి. తెలంగాణ గడ్డ పై ప్రజాకవి అందశ్రీ పేరు ఎప్ప టికీ నిలిచి ఉంటుంది. ఎవరు మర్చిపోలేం. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలది ప్రధాన పాత్ర. ఆయన మరణం తెలంగాణ ప్రజలకి తీరనిలోటు. ఆయన మరణించినా అందెశ్రీ పాట కి మరణం లేదు. తనని పాట ఎప్పటికీ సజీవం గానే ఉంచుతుంది. అందెశ్రీ పాట వింటే పాటలో లోనమయిపోతం. సమాజం గురించి మనిషి గురించి మనుషులు ఎలా వుండాలనే దానిపై అందెశ్రీ పాటలు మనలో చైతన్యం కలిగిస్తాయి. ఆయన ఆత్మకుశాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. ఆయనకు నివాళులు, అందెశ్రీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.

## అందెశ్రీ మృతికి ఎమ్మెల్యే చింత సంతాపం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** అందె శ్రీ మృతి పట్ల ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ పోరాటానికి జయజయహే తెలంగాణ పాట ద్వారా జనాన్ని చేతన్యం చేస్తూ ఉద్యమానికి ఊపిరిలూదిన మహనీయుడు, మరె న్నో గేయాలు, మరెన్నో బతుకుపోరాటల రచయిత, మనల్ని వదిలి వెళ్లడం కవులు, కళాకారులకే కాదు యావత్ తెలం గాణ రాష్ట్ర ప్రజలకు తీరనిలోటుగా భావిస్తూ వారి కుటుంభసభ్యులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రఘాడ సానుబూతిని తెలియచేస్తూ డాక్టర్ అందె శ్రీ ఆత్మ శాంతి చేకూరాలని కోరారు.

## అందెశ్రీ మృతి సాహితీ లోకానికి తీరని లోటు

- జంటనగరాల జన సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ బట్టు లక్ష్మి నారాయణ



**పటాన్ చెరు, నవంబర్,10, (సిరి న్యూస్):** అశు కవి జానపద గాన రచయిత అందెశ్రీ ఈ రోజు ఉదయం 7:25 నిమిషాలకు మృతి చెందడం తెలుగు జానపద సాహితీ లోకానికి తీరని లోటనీ జంట నగరాల జన సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ బట్టు లక్ష్మి నారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం నాడు ఆయన ఒక పత్రిక ప్రకటనలో తమ సంతాపం వ్యక్తం చేశారు. 1961 జూలై 18 న పాత వరంగల్ జిల్లా (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా), మద్దూరు మండలం రేబర్తి అనే గ్రామంలో జన్మించిన అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లన్న అని తెలిపారు. ఆ రోజుల్లో చదువుకోవడానికి కూడా ఆర్థిక స్తోమత లేని తరుణంలో పశువుల కాపరిగా పెరుగుతూ అశువుగా కవిత్వం చెప్పడంలో దిట్టగా తయారయ్యాడన్నారు. హైదరాబాదుకు వలస వచ్చి తాపీ మేస్త్రి గా స్థిరపడి అశు కవిత్వం చెబుతూ ఉన్న తరుణంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ జానపద విభాగాధిపతి బిరుద రాజు రామరాజు శిష్యరికంలో జానపద కౌశలాన్ని అంది పుచ్చు కొని అంచెలంచెలుగా ఎదగి తెలుగు ప్రజలకు అందెశ్రీ గా ప్రఖ్యాతి గాంచాడన్నారు. "జయ జయహే తెలంగాణ " అనే గీతం రచించిన అందెశ్రీ మాయమైపోతున్నడమ్మా మనిషి ఉన్నవాడు అనే పాట తో ప్రజా హృదయాలలో స్థానం ఏర్పరచుకున్న వారు గా నిలిచి పోయారన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పట్టాను పొంది ఎన్నో అవార్డులను అందుకున్న అందెశ్రీ భౌతికంగా లేకపోవడం సాహితీ లోకానికి తీరని లోటన్నారు. ప్రజా కళారూపాలు మీద జన సాహితి 5వ మహాసభల సందర్భంగా ప్రచురించిన ప్రజాసాహితి "ప్రజా కళారూపాల" ప్రత్యేక సంచికను ప్రజా సాహితి 36 వ వార్షికోత్సవం సందర్భంగా తిరిగి 2వ సారి అదే పత్రికను 2012 ఆగస్టు లో ముద్రించిన సందర్భంగా జన సాహితి జంటనగరాల శాఖ నిర్వహించిన ఆవిష్కరణ సభకు ముఖ్య వక్తగా వచ్చి ప్రజా కళారూపాల పైన ఆయన చేసిన ప్రసంగం సభికులకు ఎంతో స్ఫూర్తి నిచ్చిందన్నారు.




# ఘనంగా జాతీయ న్యాయ దినోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సంగారెడ్డి నందు న్యాయ అవగహన సదస్సు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర ఆదేశాల ప్రకారం సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య న్యాయ అవగహన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, సంగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహనా శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు మహిళా హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిసహ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకోవడం, చట్టాన్ని అర్థం చేసుకోవడం, అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందడం అత్యంత అవసరమని తెలిపారు. చట్టం ప్రతి పౌరునికి రక్షణ కవచం వంటిదని, మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో ధైర్యంగా నిలబడాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా హక్కులు, గృహ హింస నిరోధక చట్టం, దౌరి నిషేధ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, సైబర్ నేరాల నివారణ మరియు ఉచిత న్యాయ సహాయ సేవల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ 181, బాలల కోసం 1098 వంటి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా చట్టపరమైన జ్ఞానాన్ని పెంపొందించుకుని, సమాజంలో సక్రమమైన చట్ట అవగాహన కలిగిన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఆమె జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీకి ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు, పారా లీగల్ వాలంటీర్లు మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం

# రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

- **ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య**




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో 34ను అమలు కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హేచ్చరించారు. సోమవారం వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ పి ఆర్ డి సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవోనెం 34 ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ, వికలాంగుల సంక్షేమ శాఖ మధ్య జిల్లాలో అందుబాటులో ఉన్న ఉద్యోగులను సర్దుబాటు చేసి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని 2022 డిసెంబర్ 2వ తేదీన ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వం జీవో ఇచ్చి 3 సంవత్సరాలు అవుతున్న అమలు కావడం లేదని ప్రశ్నించారు.వి కలాంగుల సంక్షేమం కోసం నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ను జిల్లా స్థాయిలో తిరిగి నియమించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు. గతంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా,శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసిన వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని గతంలో విడుదల చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల మంది చేయూత పెన్షన్స్ రద్దు చేశారాని అన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లలిత, రాంచంధర్, సంగమేష్, సహాయ కార్యదర్శులు శంకర్ నాయక్, శివరాజు, జిల్లా నాయకులు నావజ్, సుమలత, సుభాష్, భారత్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధితో వ్యక్తి ఆత్మహత్య



**హత్నూర, నవంబర్ 10,(సిరి న్యూస్) :** షుగర్ వ్యాధితో వ్యక్తి బాధపడుతూ జీవితంపై విరక్తి పుట్టి చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలకు వెళితే సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు కు చెందిన యాస అతిరెడ్డి 74 సోమవారం హత్నూర మండలం దౌల్తాబాద్ సమీపంలో నస్తీపూర్ గేటు వద్ద చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు.ఇతను కొన్ని రోజుల నుండి షుగర్ వ్యాధితో బాధపడుతూ 08-11-2025 నాడు ఇంట్లో గొడవ పడి బయటికి వెళ్లి తిరిగిరాలేదు అని కుటుంబీకులు చుట్టు ప్రక్కల వెతికిన దొరకడంలేదు అని కుమారుడు యాస ప్రభాకర్ రెడ్డి హత్నూర పోలీస్ స్టేషన్లో షుగర్ వ్యాధితో బాధపడేవాడని జీవితంపై విరక్తి పుట్టి మృతి చెందవచ్చుననీ ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# అందెశ్రీ మరణంపై సీజీఆర్ సంతాపం



**గుమ్మడిదల రూరల్, నవంబర్ 10 (సిరి న్యూస్) :** ప్రముఖ కవి జయ జయ హే తెలంగాణ... రాష్ట్ర గీత రచయిత డా. అందెశ్రీ అకాల మరణం పట్ల సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుమ్మడిదలలోని సిజిఆర్ కార్యాలయంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివంగత అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని సిజిఆర్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి సదానంద రెడ్డి సత్యనారాయణ, భాస్కర్ సూర్యనారాయణ ఆంజనేయులు యాదవ్ గోపాల యాదిరెడ్డి జయపాల్ రెడ్డి కిరణ్ సంతాపం వ్యక్తం చేశారు.

# ఐఐటీ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల 1న జీతాలు ఇవ్వాలి

- ఐఐటీ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి
- కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్న కాంట్రాక్ట్ ను రద్దు చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్) :** ఐఐటి లో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులు జీతాలు అడిగితే విధులకు రాకుండా అడ్డుకోవడం దారుణమని, ప్రతి నెల ఒకటో తేదీని కార్మికులకు జీతాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న ఆధునిక విద్య సంస్థ ఐఐటి లో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులు ఆలస్యంగా జీతాలు ఇస్తున్నారు అని అడిగినందుకు కాంట్రాక్టర్ సోమవారం డ్యూటీలోకి రానివ్వకుండా ఐఐటి గేటు వద్ద కార్మికులను ఆపివేయడం దారుణమని అన్నారు. కార్మికులకు నెలనెలా రెగ్యులర్గా జీతాలు ఇవ్వకుండా వేధింపులకు పాల్పడు తున్న కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు. కార్మికులు జీతాలు అడిగితే బెదిరింపులు వేధింపులు కాంట్రాక్టర్ కార్మికులపై దౌర్జన్యం చేయడమేంటని అన్నారు. జీతాలు అడుగుతే డ్యూటీ రానివ్వకుండా అడ్డుకుంటారా..? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న విద్యాసంస్థలోని కార్మికుల పరిస్థితి ఈ రకంగా ఉంటే బయట కార్మికుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఐఐటీ కేంద్ర ప్రభుత్వం విద్యాసంస్థ కనుక కార్మికులకు ప్రతినెల ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి అరులైన కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులకు న్యాయం జరిగే వరకు సిఐటియు అండగా ఉంటుందని అన్నారు.



# రేషన్ బ్యాగుల పంపిణీ



**అమీన్ పూర్, నవంబర్ 10, (సిరి న్యూస్):** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో రేషన్ షాపుల బ్యాగుల పంపిణీ చేసిన డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ బ్యాగుల పంపిణీ చేయడం ప్రభుత్వం పేదలపట్ల చూపుతున్న ఆప్యాయతకు నిదర్శనమని అన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగ దూసుకుపోతుందని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలంగ నిలుస్తుందని, ప్రతి పేద కుటుంబం అభివృద్ధి ఫలాలను అనుభవించేలా నా వంతు కృషి చేస్తామన్నారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి

- లక్ష బిల్వార్చన నిర్వహించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు , నవంబర్ 10, (సిరి న్యూస్) :** ప్రతి ఒక్కరూ దైవ భక్తిని పెంపొందించుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని చివరి సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన లక్ష బిల్వార్చన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శివయ్య కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపై సీసీఐ ఆంక్షలు ఎత్తివేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (సిరి న్యూస్):** పత్తికి ఎకరాకు 7క్వింటాళ్ళ పరిమితిని ఎత్తేయాలని, కిసాన్ కపాస్ అప్ ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంగం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి కేకే భవన్ లో జరిగిన రైతు సంగం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.. కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్లో రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని విమర్శించారు. తేమ శాతం 8-12 శాతం పెట్టడం, వర్షాలతో తేమ శాతం పెరగటంతో సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ము కునే పరిస్థితి రైతుల కు లేదన్నారు. ఎలాంటి పరిమితి లేకుండా రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై రేవంత్రెడ్డి సర్కారు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా ఇలాంటి నిబంధనలు వ్యతిరేకించకపోవడం శోచనీయమన్నారు. పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం సుంకాన్ని ఎత్తివేసి, దేశంలోని 50 లక్షల మంది పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం నిలువునా ముంచిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య, ఉపాధ్యక్షులు యన్ శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, యాదవ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పటాన్ చెరు,నవంబర్ 10 (సిరి న్యూస్)** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతి చెందారని పటాన్ చెరు ఏ ఎస్ ఐ అశోక్ తెలిపారు. గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరం ల మధ్య ఉంటుందన్నారు. ఇతను 9 తేది ఆదివారం నాడు రాత్రి 8.00 గంటల సమయంలో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు 3 వ గేటు దగ్గర 100 మీటర్ల దూరములో రోడ్ క్రాస్ చేస్తుండగా గుర్తు తెలియని వాహన డ్రైవర్ తన వాహనము ను అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి ఢీ కొట్టారన్నారు. అతనికి తీవ్ర రక్త గాయాలు అయి అక్కడి కక్కడే చని పోయారన్నారు. మృత దేహాన్ని గుర్తింపు గురించి పటాన్ చెరు ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ నందు భద్రపరచి నట్లు తెలిపారు. ఎవరికైనా ఇతనీ గురించి తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో అడగాలన్నారు. లేదా 8712661839, 8712656724, ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేసే సంప్రదించాలన్నారు.

# గణితంలో డాక్టర్ స్వప్న దాచేపల్లికి పీహెచ్‌డీ



**పటాన్ చెరు, నవంబర్10 (సిరి న్యూస్) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని స్వప్న దాచేపల్లి డాక్టరేట్ కు అర్హత సాధించారు. మైక్రోపోలార్, నానో ఫ్లూయిడ్ సమస్యలపై వేడి, ద్రవ్యరాశి బదిలీ విశ్లేషణ యొక్క గణన పరిష్కారాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవర్ధన్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వప్న అసాధారణ పరిశోధన గణిత శాస్త్ర రంగానికి, ముఖ్యంగా సంక్లిష్ట ద్రవ ప్రవాహ వ్యవస్థల కోసం గణన పద్ధతులను అభివృద్ధి చేయడంలో గణనీయమైన కృషిని సూచిస్తోందన్నారు. పారిశ్రామిక ప్రక్రియలు, బయోమెడికల్, ఇంజనీరింగ్, థర్మల్ మేనేజ్మెంట్ సిస్టమ్ లలో సంభావ్య అనువర్తనాల తో మైక్రోపొలార్, నానో ఫ్లూయిడ్ల ప్రవర్తనపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలియజేశారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గీతం విద్యా నైపుణ్యం, అత్యాధునిక పరిశోధన సంస్కృతిని పెంపొందించడమే గాక, ఈ విజయం భవిష్యత్తు పరిశోధకులను పెంపొందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా

**అమీన్ పూర్, నవంబర్ 10 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలోని సర్వే నంబర్ 630 ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తాహసీల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది, ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను రక్షణకు కట్టుబడి ఉన్నామని, కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అమీన్ పూర్ మండలం హైదరాబాద్ పట్టణానికి ఆనుకొని ఉండడంతో ఇక్కడ భూముల రేట్లు చాలా కాస్ట్లీ అని, మండలంలో అత్యధికంగ ప్రభుత్వ స్థలాలు ఉండడం అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతుండడం ఎక్కువ అయ్యాయని, ముఖ్యంగా మండలంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించే రెవెన్యూ ఇనిస్పెక్టర్లు లేకపోవడం వల్లనే ప్రభుత్వ స్థలాలు కబ్జాల గురవుతున్నాయని, జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి మండలానికి కావలసిన ఆర్ ఐ లను సమకూర్చాలని కోరారు. గత శుక్రవారం ఇదే 630 సర్వే నెంబర్ పరిశీలించడానికి వెళ్లిన తహసీల్దార్ వెంకటేశం పై దాడి చేసి గాయపరిచిన గాలి శ్రీకాంత్ పై పోలీసులు 132, 329(3), 324(4) బిఎన్ఎస్ సెక్షన్లతో కేసు నమోదు చేశారు.

## కొనుగోలు కేంద్రం గోదాంలకు స్థలం కేటాయించండి

- తహసీల్దార్‌కు విన్నవించుకున్న రైతులు




**గుమ్మడిదల రూరల్, నవంబర్ 10 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలంలోని రైతు సంఘం నాయకులు కొనుగోలు కేంద్రం గోదాంల నిర్మాణం కోసం తహసీల్దార్ పరమేశంకి విన్నవించారు. రైతుల అభ్యర్థనపై స్పందించిన తహసీల్దార్ పరమేశం గుమ్మడిదల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 109లో సర్వే నిర్వహించి సుమారు 10 ఎకరాల భూమిని కొనుగోలు కేంద్రానికి మరియు గోదాంల నిర్మాణానికి కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి ఏవో శ్రీనివాసరావు పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి రైతుసంఘం అధ్యక్షులు అమ్మగారి సదానందరెడ్డి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మాజీ ఎంపీటీసీ మద్దుల బాల్ రెడ్డి పడమటిలక్ష్మారెడ్డి జయపాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.